రైతులపై కాల్పులు దారుణం

కలెక్టరేట్, ఫిబ్రవరి 23: దేశానికి అన్నం పెడుతున్న రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర అడిగితే కేంద్ర ప్రభుత్వం కనికరం లేకుండా కాల్పులు జరిపించడం అత్యంత దారుణమైన చర్య అని తెలంగాణ రైతు సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో ఆరోపించారు. కేంద్రం ఈ ఘటనతో రైతు వ్యతిరేక ప్రభుత్వమని చాటుకున్నదని విమర్శించారు.

నేడు విద్యుత్ అంతరాయం

తిమ్మాపూర్, ఫిబ్రవరి 23: అల్గునూరు సబ్ స్టేషన్ పరిధిలోని అల్గునూరు, తిమ్మాపూర్, మహాత్మా నగర్, ఎల్ఎండీ కాలనీలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు ఏఈ వెంకట రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం

గంగాధర, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రజా అభిమానంతో ఎమ్మెల్యేగా ఎన్ని కయ్యారని, ఆమె అర్ధాంతరంగా మరణించడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.

కౌశిక్‌రెడ్డి నివాళి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 23: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ముందుగా లాస్య నందిత పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాడే మోసి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 23: దేవంపల్లి శివారులోని 6 డీబీఎం కెనాల్‌లో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని మానకొండూర్ పోలీసులు తెలిపారు. దాదాపు 35ఏండ్లు ఉన్న వ్యక్తి జీన్స్ ప్యాంట్, టీ షర్టు ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు మానకొండూర్ పోలీసులను ఆశ్రయించాలని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కరీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536

NAME CHANGE

★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz Fathima D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317475

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన నమస్తే తెలంగాణ
4 లైన్లకు ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వీణవంకలో అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

మానకొండూర్ రూరల్: కొండపల్కలలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

గంగాధర: బూరుగుపల్లిలో జాతరలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రేకుర్తి సమ్మక్క వద్ద మొక్కులు చెల్లిస్తున్న మేయర్ సునీల్‌రావు దంపతులు

రేకుర్తిలో బంగారంతో జాతరకు వచ్చిన ముస్లిం వృద్ధురాలు రషీద

వన దేవతలకు వందనం

- సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు
- ఎత్తు బంగారం, ఎదుర్కోళ్లతో మొక్కులు
- అమ్మవార్లను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు
- రేకుర్తిలో క్యూలైన్లలో తాగునీరులేక భక్తుల అవస్థలు

రేకుర్తిలో సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు

హుజూరాబాద్ టౌన్: ఎదుర్కోళ్లతో మొక్కు చెల్లిస్తున్న భక్తులు

కమాన్‌చౌరస్తా/ కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్/ జమ్మికుంట/ వీణవంక/ మానకొండూర్ రూరల్/ శంకరపట్నం/ తిమ్మాపూర్/ గంగాధర/ హుజూరాబాద్‌టౌన్/ సైదాపూర్/ చొప్పదండి, ఫిబ్రవరి 23 : వనదేవతలు సమ్మక్క, సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో గద్దెలపై కొలువుదీరిన అమ్మవార్ల దర్శనానికి భారీగా తరలివచ్చారు. ఎత్తు బంగారం, ఎదుర్కోళ్లతో మొక్కులు చెల్లించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతరలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయగా, వైద్యాధికారులు శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సదుపాయం కల్పించారు. అయితే కొన్నిచోట్ల ట్రాఫిక్ నిలిచి పోవడంతో ఇబ్బందులు తలెత్తాయి.

రేకుర్తి సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణం జనంతో కిక్కిరిసి పోయింది. అమ్మవార్ల దర్శనానికి 3 నుంచి 4 గంటకుపైగానే క్యూలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. దర్శనం కోసం వచ్చే భక్తులకు తిప్పలు తప్పలేదు. క్యూలో భక్తులకు తాగు నీరు కూడా అందకపోవడంతో అవస్థలు పడ్డారు. పలువురు యువతులు ఉదయం సొమ్మసిల్లి పడిపోగా వైద్యులు అక్కడికి చేరుకుని సేవలందించారు. పలువురు పోలీసు అధికారులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, షెడ్ల వద్ద సేవలందించినా, గద్దెల వద్ద భక్తులను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ప్రసిద్ధి చెందిన రేకుర్తి ఆలయానికి దాదాపు 5 లక్షల వరకు భక్తులు తరలివచ్చినా ఉన్నతాధికారులు ఇటువైపు చూసీచూడనట్లుగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా, చింతకుంటలో ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 50 వేల పైచిలుకు భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క-సారలమ్మను ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్‌గౌడ్ దంపతులు దర్శించుకున్నారు. ఇక్కడ ఆలయ ఈవో అనిల్, ఎంపీటీసీ తిరుపతి నాయక్, నిర్వాహకుడు తిరుపతి, క్లర్క్ పాత మహేశ్ పాల్గొన్నారు. రేకుర్తి సమ్మక్క, సారలమ్మను ఎంపీ బండి సంజయ్ కుమార్, మేయర్ వై సునీల్ రావు దంపతులు వేర్వేరుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం జాతర ప్రాంగణానికి చేరుకున్న మేయర్ సునీల్ రావుకు స్థానిక కార్పొరేటర్లు సుదగోని మాధవీకృష్ణ గౌడ్, రాజశేఖర్, జాతర కమిటీ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, ఈవో మారుతి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే, నగరానికి చెందిన కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో జాతరకు హాజరై మొక్కులు చెల్లించారు.

పోలీసులు, వలంటీర్ల సేవలు..

రేకుర్తిలో సమ్మక్క, సారలమ్మ జాతర వద్ద పోలీసులు, సాన్వి, ఢిల్లీ డిఫెన్స్, తేజస్ అకాడమీ వలంటీర్లు పటిష్టంగా బందోబస్తు నిర్వహించారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు, గద్దెల వద్ద, పార్కింగ్ వద్ద వలంటీర్లు భక్తులకు అందుబాటులో ఉంటూ చేదోడుగా నిలిచారు. ఈ క్రమంలో కేపీ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల కోసం వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

మొక్కులు చెల్లించిన ముస్లిం మహిళ..

జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌కు చెందిన ముస్లిం వృద్ధురాలు రషీద బంగారంతో రేకుర్తి ఆలయానికి వచ్చి మొక్కు చెల్లించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆనవాయితీ ప్రకారం కుటుంబంతో కలిసి వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించినట్లు తెలిపింది.

- కరీంనగర్ మండలం నగునూర్, ఇరుకుల్ల, బొమ్మకల్ శివారులోని హౌసింగ్‌బోర్డు కాలనీలో సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణాలు భక్తులతో జనసంద్రంగా మారాయి. ఆయా చోట్ల మేడారం పూజారులు కృష్ణ, సమ్మయ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. నగునూర్‌లో వనదేవతలను మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దర్శించుకున్నారు. కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ దిలీప్‌గౌడ్, వెంకన్న, నెల్లి రాజేశం, కన్నమల్ల కొటేశ్వరు. బోగురి ఆంజనేయులు, బత్తిని విక్రమ్ గౌడ్, దాసరి రాజేశ్‌కన్న, బత్తిని అంజయ్య, రాజు, ఎంపీటీసీలు వినయ్‌సాగర్, అంకమల్ల శ్రీనివాస్ మొక్కులు చెల్లించారు. ఇరుకుల్ల గ్రామంలో జాతర వద్ద భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను కమిటీ చైర్మన్ బుర్ర చంద్రయ్య గౌడ్, జగన్ మోహన్‌రెడ్డి, గంధం రమేశ్, బుర్ర రమేశ్, మల్లేశం గౌడ్, సమ్మయ్య, బాబు, ప్రసాద్ పర్యవేక్షించారు. బొమ్మకల్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో సమ్మక్క, సారలమ్మ జాతర ప్రత్యేకాధికారి, తహసీల్దార్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను ఆర్ఐ రజినీకాంత్‌తోపాటు జాతర నిర్వాహకులు ముత్యం రమేశ్ గౌడ్, అనిల్, మిర్యాల్‌కర్ నరేందర్, తోట మోహన్, ముత్యం తిరుపతిగౌడ్, సాగర్, బలం లింగమూర్తి, కిరణ్‌కుమార్, సాయిల శివయ్య, గోష్కి శంకర్, గాలిపెల్లి శ్రీనివాస్ పర్యవేక్షించారు.
- జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్, మండలంలోని తనుగుల గ్రామంలో వన దేవతలు సమ్మక్క-సారలమ్మ కొలువుదీరడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవార్లను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కమిషనర్ ఎండీ ఆయాజ్, కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పట్టణ సీఐ రవి బందోబస్తు ఏర్పాటు చేశారు.
- వీణవంకలో సుమారు లక్ష మంది భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకోగా, చల్లూరు, పోతిరెడ్డిపల్లి, కోర్కల్‌లో లక్ష మంది వరకు మొక్కులు చెల్లించుకున్నారు. వీణవంకలో అమ్మవార్ల గద్దెల వద్ద రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు చెలించుకున్నారు. రాబోయే కాలంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, రైతులకు పంటలు పుష్కలంగా పండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి వేర్వేరుగా అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, యప్‌టీవీ సీఈవో ఉదయ్‌నందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సమ్మిరెడ్డి, బాలకిషన్‌రావు, ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ వనమాల-సాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఉత్సవకమిటీ చైర్మన్లు పాడి రామకృష్ణారెడ్డి, గడ్డం కుమారస్వామి, పరిపాటి గోపాల్‌రెడ్డి, హరీణ్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.
- మానకొండూర్ మండలంలోని కొండపల్కల, దేవంపల్లి, లింగాపూర్, వేగురుపల్లి-నీరుకుళ్ల గ్రామాల్లో సమక్క-సారలమ్మ జాతరకు ప్రముఖులు, అధికారులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కొండపల్కలలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. వీరి వెంట మాజీ సర్పంచులు రామంచ గోపాల్ రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ గట్టు రజిత-శ్రీధర్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు అడప శ్రీనివాస్, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, మాజీ ఎంపీటీసీ జన గామ శంకర్ గౌడ్, పార్టీ గ్రామాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, నాయకులు కడారి రమేశ్ తదితరులు ఉన్నారు. ఆయా జాతర కమిటీల చైర్మన్లు రేణికుంట శంకర్, కొత్తి శ్రీనివాస్ రెడ్డి, పొల్సాని దేవేందర్ రావు, చర్లపల్లి నర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.
- శంకరపట్నం మండలం కేశవపట్నంతో పాటు ఆముదాలపల్లి, గద్దపాక గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల తాకిడితో కిక్కిరిసింది. హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శంకరపట్నం, హుజూరాబాద్, మానకొండూర్, సైదాపూర్ మండలాలకు చెందిన పంచాయతీరాజ్‌కు చెందిన 75 మంది సిబ్బంది వాటర్ ట్యాంకర్లతో మూడు షిఫ్టుల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేసినట్లు ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, ఈవో మారుతీరావు, జాతర కమిటీ సభ్యులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.
- తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ, నల్లగొండ, కొత్తపల్లి, వచ్చునూరు, సైదాపూర్ మండలం వెన్నెంపల్లి, సైదాపూర్ గ్రామాల్లో సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులు పాల్గొని, వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.
- గంగాధర మండలం బూరుగుపల్లిలో సమ్మక్క, సారలమ్మను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, జాతర కమిటీ నిర్వాహకులు వారికి సాదర స్వాగతం పలికారు. అలాగే బూరుగుపల్లి, మధురానగర్ గ్రామాల్లో అమ్మవార్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు.
- హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పట్టణ సీఐ బొల్లం రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఏర్పాట్లను జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ గాలీబ్ కిరణ్ తదితరులు పర్యవేక్షించారు. కాగా, పట్టణంలోని ఓ కిరాణా షాపులో హరీశ్ అనే వ్యక్తి తన పెంపుడు కుక్కపిల్లకు ఎత్తు బంగారం తూకం వేయించి, మేడారం తీసుకెళ్లాడు. కుక్క పిల్లకు ఎత్తు బంగారం ఇవ్వడాన్ని చూసి స్థానికులు అవాక్కయ్యారు.
- చొప్పదండి, రాగంపేట, గుమ్లాపూర్, ఆర్నకొండ, సాంబయ్యపల్లెలో వనదేవతలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చొప్పదండిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నారు. జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతర కమిటీ నిర్వాహకులు, కులసంఘాలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.
- రామడుగు మండలంలోని గుండిలో వనదేవతలను మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి దర్శించుకున్నారు. వారి వెంట రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, ప్రవీణ్, శ్యాం తదితరులు ఉన్నారు.

సమ్మక్క, సారలమ్మ గొప్ప వీరవనితలు

హుజూరాబాద్, ఫిబ్రవరి 23: సమ్మక్క, సారలమ్మ గొప్ప వీరవనితలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం పట్టణపరిధిలోని రంగనాయకుల గుట్ట, మండలంలోని జూపాకలో సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవాల్లో వారు పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారిని జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, డైరెక్టర్లు సన్మానించారు. ఇక్కడ కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినీరెడ్డి, చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: నగునూర్‌లో బంగారంతో మొక్కు చెల్లిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

బాధితులకు బండి సంజయ్ పరామర్శ

విద్యానగర్, ఫిబ్రవరి 23 : ఇటీవల నగరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గుడిసెలు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన వడ్డెర బాధిత కుటుంబాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. కాలిపోయిన గుడిసెలను పరిశీలించారు. కోల్పోయిన గుడిసెలను మళ్లీ వేసుకోవాలనుకుంటున్నామని, ఆదుకోవాలని బాధితులు కోరగా.. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్, అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ తరపున బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయ సహకారాలందించామన్నారు. ఉపాధికి అవసరమైన యంత్రాలను కోల్పోయారని, వాటిని కూడా అవసరమైన మేరకు సమకూరుస్తామన్నారు.

26నుంచి మలిదశ ప్రజాహిత యాత్ర

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 26 నుంచి మలిదశ ప్రజాహిత యాత్రకు సిద్ధమయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రం నుంచి యాత్ర ప్రారంభించనున్నారు. ఈ నెల 26నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. ప్రజాహిత యాత్ర ఏర్పాట్లపై పార్టీ శ్రేణులతో చర్చించారు. యాత్ర విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.

పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

ముల్కనూరు ప్రజా గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న వారాల ఆనంద్

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 23 : ఆధునిక సాంకేతికత ఎంతగా అభివృద్ధి జరిగినప్పటికీ పుస్తకాలను చదవడం ద్వారానే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ప్రజా గ్రంథాలయానికి 250 పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎవరు ఎంతగా ఎదిగినప్పటికీ సాటి మనిషిని ప్రేమించే గుణం, సమాజాన్ని అర్థం చేసుకునే శక్తి కేవలం ఉత్తమ పుస్తకాలు చదవడం తోటే లభిస్తుందన్నారు. గ్రంథాలయ కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ, ముల్కనూరు గ్రంథాలయాన్ని స్వచ్ఛందంగా సేవా భావంతో నడుపుతున్నామని, వారాల ఆనంద్ లాంటి కవులు, రచయితల సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యుడు డాక్టర్ ఏదులాపురం తిరుపతి, డాక్టర్ తాళ్ల వీరేశం, మెట్టు సుగందర్ రావు, ఇందిరారాణి, వెంకటరమణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయాలి

కొత్తపల్లి, ఫిబ్రవరి 23 : కరీంనగర్‌లోని ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25న జరుగనున్న రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒలింపిక్ సంఘం ప్యాట్రన్, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. తొలిసారిగా జిల్లా కేంద్రంలో కుంగ్ ఫూలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడంపై ఇన్ స్ట్రక్టర్ శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో పోటీల చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, నిర్వాహకులు ఏ శ్రీనివాస్, జూడో సంఘం రాష్ట్ర బాధ్యులు సిలివేరి మహేందర్, ఉషూ సంఘం కార్యదర్శి బార విద్యాసాగర్, సీనియర్ ఇన్ స్ట్రక్టర్‌లు లింగమూర్తి, మోయిన్, కోడూరి శేఖర్, లంక రవి వర్మ, సాయి మానేరు పాఠశాల ప్రిన్సిపాల్ సరితారెడ్డి పాల్గొన్నారు.

వందశాతం ఓటింగ్ లక్ష్యం

కలెక్టరేట్, ఫిబ్రవరి 23: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు స్వీప్ కో ఆర్డినేటర్ రవీందర్ తెలిపారు. ఎన్నికల సంఘం సూచన మేరకు క్యాంపస్ అంబాసిడర్‌లుగా గుర్తించిన విద్యార్థులకు శుక్రవారం స్వీప్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటింగ్ శాతం పెంపు కోసం విద్యాలయాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడంలో శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సిబ్బంది, వివిధ విద్యా సంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

నందెల్లి మహిపాల్‌పై మరో కేసు

రాంనగర్ ఫిబ్రవరి 23: భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా రూ.25లక్షలు తీసుకొని బెదిరింపులకు గురిచేసిన దుర్గం జగన్‌గౌడ్ తోపాటు నందెల్లి మహిపాల్‌పై మానకొండూర్ పోలీస్‌స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. భగత్‌నగర్‌కు చెందిన ఎల్లాల అజేందర్‌రెడ్డి ఎన్టీపీసీలో పనిచేసి రిటైర్డ్‌మెంట్ కాగా, వచ్చిన డబ్బులతో భూమి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో దుర్గం జగన్‌గౌడ్ తన పేరిట ఉన్న జీపీఏ భూమిని విక్రయిస్తానని చెప్పి రెండు విడుతలుగా రూ.25లక్షలు తీసుకున్నాడు. ఎకరం భూమి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసి, మిగతా రెండెకరాలు చేయలేదు. అలాగే రిజిస్ట్రేషన్ చేసిన భూమి వద్దకు వెళ్లగా, ఈ భూమి తనదేనంటూ అజేందర్‌రెడ్డిని సింగిరెడ్డి వెంకటరమణారెడ్డి అక్కడి నుంచి పంపించేశాడు. అజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు దుర్గం జగన్‌గౌడ్, నందెల్లి మహిపాల్, సింగిరెడ్డి వెంకటరమణారెడ్డిపై కేసు నమోదైంది. ఈ క్రమంలో మానకొండూర్ పోలీసులు దుర్గం జగన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే రెండో నిందితుడిగా ఉన్న నందెల్లి మహిపాల్ జైలులో ఉండగా, అతడిని కూడా పీటీ వారంట్‌పై మరోసారి హాజరుపరిచే అవకాశం ఉన్నది.

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి23: పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల సత్యనారాయణ టింబర్ డ